విజేతలను ప్రకటిస్తున్న అధికారులు

ముమ్మరంగా పదో జోనల్ లెవల్ స్పోర్ట్స్

రాయపర్తి, నవంబర్ 12: మండలకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలల ఆవరణలో తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ సారథ్యంలో నిర్వహిస్తున్న పదో జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ 2024-25 క్రీడా పోటీలు రెండో రోజు మంగళవారం ముమ్మరంగా కొనసాగాయి. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ డీసీవోలు పోతుల అపర్ణ, దాసరి ఉమామహేశ్వరి, గురుకుల ప్రిన్సిపాళ్లు సముద్రాల సరిత, రాయరాకుల సమ్మయ్య మాట్లాడుతూ మంగళవారం అండర్-17 షాట్‌పుట్ క్రీడా పోటీల్లో రాయపర్తి గురుకులానికి చెందిన కె.స్పందన మొదటి విజేతగా, అండర్-14 క్రీడా విభాగంలో నర్సింహుటపేట గురుకులానికి చెందిన జీ అంజలి విజేతగా, అండర్-14 చందరంగంలో హసన్‌పర్తి గురుకుల విద్యార్థినులు, అండర్-17లో మడికొండ గురుకులం, అండర్-19 విభాగంలో మహబూబాబాద్ గురుకుల విద్యార్థినులు విజేతగాలుగా నిలిచారని తెలిపారు. అండర్-14 ఖోఖోలో రాయపర్తి, మడికొండ గురుకులాలకు చెందిన విద్యార్థినులు ఫైనల్స్‌కు చేరినట్లు వివరించారు. సమావేశంలో స్పోర్ట్స్ మీట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కళమ్మ, కో ఆర్డినేటర్ ప్రభావతి, పీఈటీ హేమలత, అలుగు రమ్యసుధ, సృజన, కల్పన, లీల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

నర్సంపేటరూరల్ : విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిక్షిస్తున్న సృజన్‌తేజ

నర్సంపేటరూరల్/చెన్నారావుపేట/పర్వతగిరి, నవంబర్ 12: ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సృజన్ తేజ సూచించారు. నర్సంపేట మండలం మహేశ్వరం శివారులోని పట్టణ బాలుర గురుకుల విద్యాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను స్వయంగా తెలుసుకున్నారు. ఎఫ్ఏ-1, ఎఫ్ఏ-2, ఎస్ఏ-1 పరీక్షల్లో విద్యార్థులు సాధించిన మార్కులను ఆన్‌లైన్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట గురుకుల ప్రత్యేకాధికారి ఇసాక్ అలీ, ఉపాధ్యాయుడు రాజ్‌కుమార్ ఉన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్‌ను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు విధిగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట హెచ్ఎం జ్యోతి ఉన్నారు. అంతేకాకుండా పర్వతగిరిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్‌ను సృజన్‌తేజ సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించి విద్యార్థులకు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మరింత మెరుగుపర్చాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే పెద్దికి బీఆర్ఎస్ నేతల పరామర్శ

పెద్దిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి/నర్సంపేటరూరల్, నవంబర్ 12: మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఆయన ఇటీవల కంటికి శస్త్రచికిత్స చేయించుకొని మండలకేంద్రంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు మంగళవారం మాజీ జడ్పీటీసీ బానోత్ హరి నాథ్‌సింగ్, నాయకులు గూబ రాజు, సపావట్ దేవూనాయక్, భూక్యా బాలరాజు, జరుపుల ధరంసింగ్, వర్ధం రమణారెడ్డి, బొమ్మిడి శివారెడ్డి, చెన్నారావుపేట మండలానికి చెందిన సోషల్ మీడియా ఇన్‌చార్జి బోడ మురళినాయక్ పరామర్శించారు. అలాగే, నర్సంపేట మండలం కమ్మపల్లిలో మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. మాజీ సర్పంచ్ కోమాండ్ల గోపాల్‌రెడ్డి తల్లి కట్టమ్మ ఇటీవల మృతి చెందింది. ఈ మేరకు పెద్ది కట్టమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పెద్ది వెంట మాజీ జడ్పీటీసీ కోమాండ్ల జయ, మాజీ సర్పంచ్ వల్గుబెల్లి రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ వల్గుబెల్లి విజయ-ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

పర్వతగిరి, నవంబర్ 12: మండలంలోని దౌలత్‌నగర్ శివారులో నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి రాచర్ల బాలరాజు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్రమంగా మొరం తరలిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్థానికులు ఫిర్యాదు చేసినా రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న డీఏవో అనురాధ

కరీమాబాద్, నవంబర్ 12: రైతులు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని డీఏవో, ఆత్మ డైరెక్టర్ అనురాధ అన్నారు. మామునూరులోని కృషి విజ్ఞానకేంద్రంలో మేకల పెంపకం, యాజమాన్యంపై మంగళవారం శిక్షణ ఇచ్చారు. రైతులు సమగ్ర వ్యవసాయ విధానంతో లాభాలు పొందుతారన్నారు. వ్యవసాయంతోపాటు మేకలు, గొర్రెల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. జనాభాకు తగ్గట్టు మేకల పెంపకం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కూరగాయల మార్కెట్‌లో అర్హులకు ప్లాట్లు

- నెల రోజుల్లో ప్రత్యేక సర్వే
- బినామీలను తొలగిస్తాం
- అవకతవకలకు పాల్పడిన మార్కెట్ కమిటీ అధికారులపై చర్యలు
- రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

మార్కెట్‌ను పరిశీలిస్తున్న మంత్రి సురేఖ, కలెక్టర్ శారద, మేయర్ సుధారాణి, రవీందర్‌రెడ్డి

కాశీబుగ్గ, నవంబర్ 12: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు అనుసంధానంగా ఉన్న లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్‌లో అర్హులైన చిరువ్యాపారులందరికీ ప్లాట్లు కేటాయించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం ఆమె జీడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సత్య శారద, గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి మోడల్ కూరగాయలు, పండ్ల మార్కెట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. షాపులన్నీ కలియతిరిగి చిరువ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కూరగాయల మార్కెట్‌లో బినామీలే అధికంగా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. త్వరలోనే ప్రత్యేక కమిటీ వేసి నెల రోజుల్లో అర్హులకు ప్లాట్లు కేటాయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కూరగాయల మార్కెట్‌ను తీర్చిదిద్దాలని కోరారు. వర్షాకాలంలో వినియోగదారులు, వ్యాపారులు తడవకుండా పెద్ద షెడ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దుకాణాల అద్దెలు తగ్గించాలని మంత్రికి వ్యాపారులు విజ్ఞప్తి చేయగా, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. మార్కెట్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, వాహనాలను మార్కెట్‌లోకి అనుమతించొద్దని సురేఖ సూచించారు. ఔట్‌సోర్సింగ్ ద్వారా పారిశుధ్య కార్మికులు, వాచ్‌మెన్ల నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్‌లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని వ్యాపారులను కోరారు. వారి వెంట అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్ఈ ప్రవీన్‌చంద్ర, సీఎంహెచ్ డాక్టర్ రాజిరెడ్డి, ఎనుమాముల మార్కెట్ కార్యదర్శి పోలెపాక నిర్మల, చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ చింతాకుల అనిల్, నాయకులు ఉన్నారు. అనంతరం బినామీలను తొలగించాలని కూరగాయల వర్తక సంఘం అధ్యక్షుడు బిట్ల కృష్ణ మంత్రి సురేఖ, కలెక్టర్ సత్యశారదను కోరారు. అలాగే, వ్యాపారం చేసే వాళ్లకే ప్లాట్లు కేటాయించాలని వ్యాపారి దామరకొండ కరుణకర్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌లో పంటలు అమ్ముకునే రైతులకు స్థలం కేటాయించాలని మంత్రి సురేఖకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా నిర్వహించనున్న లక్ష దీపోత్సం, జ్వాలా తోరణాన్ని ప్రారంభించాలని మంత్రి సురేఖను ఆలయ పూర్వ కమిటీ ఆహ్వానించారు. అలాగే, మంత్రి సురేఖను ఓసిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ జోన్నా మర్యాదపూర్వంగా కలిశారు.

అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

ఖిలావరంగల్: ప్రజాప్రతినిధులకు అధికారులు, ప్రజలు సహకరిస్తేనే అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. శివనగర్ రామాలయంలో రూ. 35 లక్షల నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాలుకు మేయర్ సుధారాణి, గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, కార్పొరేటర్ డీ కుమారస్వామితో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఆలయ అభివృద్ధికి బల్దియా నిధులతోపాటు దేవాదాయ శాఖ నుంచి నిధులు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషశ్రీ, లీగల్‌సెల్ అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, నాయకులు శ్రీరాం రాజేశ్, బత్తుల నవీన్ పాల్గొన్నారు.

నెక్కొండలో సీసీఐ కేంద్రం ప్రారంభం

నెక్కొండ, నవంబర్ 12: నెక్కొండలో దుర్గా ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీఐ అధికారి సుశీల్, మార్కెట్ డైరెక్టర్ దొడ్డ విజయ్, నర్సింహస్వామి, ఎస్సై మహేందర్, ఏవో నాగరాజు, మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌తో వాగ్వాదం

వర్ధన్నపేట, నవంబర్ 12: ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఓవర్‌టేక్ చేయడంతో బస్సు డ్రైవర్‌తో యువకుడు వాగ్వాదానికి దిగిన ఘటన వర్ధన్నపేట బస్టాండ్‌లో మంగళవారం సాయంత్రం జరిగింది. తొర్రూరు నుంచి వర్ధన్నపేటకు ఆర్టీసీ బస్సు వస్తున్నది. నీలగిరిస్వామితండాకు చెందిన బానోత్ గణేశ్ బైక్‌పై వస్తుండా పట్టణ శివారులో ఆర్టీసీ బస్సు ఓవర్‌టేక్ చేసింది. దీంతో గణేశ్ బైక్‌పై వేగంగా వచ్చి బస్టాండ్ వద్ద బస్సుకు ఆపి డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగి బస్సు తాళం చెవిని లాక్కున్నాడు. స్థానికులు సర్దిచెప్పి పంపించారు.

పాలి క్లినిక్‌ల సేవలు మరువలేనివి

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 12: పాలిక్లినిక్‌ల సేవలు వెలకట్టలేనివని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి రోడ్‌లో కూరపాటి హాస్పిటల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ముక్తి పాలి క్లినిక్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. మానవ జీవన శైలిలో వస్తున్న మార్పుల మూలంగా సంక్రమిస్తున్న దీర్ఘకాలిక రోగాల నివారణ, నియంత్రణకు పాలిక్లినిక్‌లు అందించే సేవలు విలువైనవన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ ఆనంద్ భోక్రే, డాక్టర్ నరేశ్, డాక్టర్ మహేశ్వర్, డాక్టర్ శివరామ ప్రసాద్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ వినయ్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

ఖిలావరంగల్, నవంబర్ 12: విద్యార్థిని అదృశ్యమైనట్లు మిల్స్‌కాలనీ సీఐ వెంకటరత్నం తెలిపారు. శంభునిపేట లెనిన్‌నగర్‌కు చెందిన సూర ప్రవళిక(19) నగరంలోని ఓ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నది. ఈ నెల 11న ఉదయం కళాశాలకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధుమిత్రుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆమె తండ్రి సూర దర్గారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కొత్తపల్లిలో చోరీ.. బంగారం అపహరణ

వర్ధన్నపేట, నవంబర్ 12: మండలంలోని కొత్తపల్లిలో చోరీ జరిగింది. బాధితుడు పొన్నం రాము కథనం ప్రకారం.. సోమవారం రాత్రి ఇంటికి తలుపులు వేసి రాము తన కటుంబ సభ్యులతో కలిసి నిద్రించారు. తెల్లవారుజామున రాము నిద్రలేచి బయటకు వెళ్లి ఇంట్లోకి వచ్చాడు. ఈ క్రమంలో ఇంటి కిటికీ, బీరువా తులుపులు తీసి ఉండడాన్ని గుర్తించాడు. వెంటనే బీరువాను పరిశీలించగా 5 తులాల బంగారు ఆభరణాలు, రూ. 2 వేల నగదు మాయమైనట్లు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట, నవంబర్ 12: పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1991-92 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులతో కలిసి గడిపిన రోజులను వారు నెమరువేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించారు.

ఎస్సారెస్పీ కాల్వ కబ్జాపై విచారణ

పర్వతగిరి, నవంబర్ 12: మండలకేంద్రంలోని పీఎన్‌బీ బ్యాంకు పరిసర ప్రాంతంలో ఎస్సారెస్పీ డీబీఎం 48, 4ఆర్ ఉపకాల్వ కబ్జాకు గురైందనే ఆరోపణల నేపథ్యంలో మంగళవారం తహసీల్దార్ వెంకటస్వామి అధికారులతో కలిసి పరిశీలించారు. పర్వతగిరి నుంచి కల్లెడ వరకు కాల్వ కబ్జాకు గురైందని కొందరు గ్రామస్తులు ఇటీవల గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. కాల్వ కబ్జాకు గురైనట్లు వెల్లడైందని, నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ భారతి, కస్సానాయక్, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న తహసీల్దార్, ఆర్ఐ

ప్రభుత్వ పాఠశాలలకు సాయం చేస్తా: పరుపాటి

విద్యార్థులకు టై, బెల్టులు, బ్యాడ్జీలు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, నవంబర్ 12: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సాధ్యమైనంత మేర సాయం చేస్తానని మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో సుమారు రూ. 25 వేల విలువైన టీషర్ట్స్, టై, బెల్టులు, బ్యాడ్జీలు, షూలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్కార్ బడుల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని, ఉపాధ్యాయులు వారికి సరైన పద్ధతిలో విద్యా బోధన చేస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వీరన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ తేరాల రాజేశ్వరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహనాయక్, నాయకులు అనిమిరెడ్డి, కుమార్, దయాకర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, మధు, కాశీనాథం, జాజునాయక్, దేవేందర్‌రెడ్డి, యాకయ్య, ప్రసాద్, రాజబాబు, సుధాకర్, రమేశ్, యూసుఫ్, ఎల్లస్వామి, ఉపాధ్యాయులు వినయ్‌కుమార్, సోములు, అంగన్‌వాడీ టీచర్ పి.కుమారి పాల్గొన్నారు. అనంతరం మండలంలోని శివరామపురం (ఆర్‌అండ్‌ఆర్ కాలనీ)లో ఈ నెల 16న ఏఐటీయూసీ నేతృత్వంలో నిర్వహించనున్న తాఫీమేస్త్రీల సంఘం జిల్లా మహాసభలకు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డిని మండలాధ్యక్షుడు గబ్బెట కొమురయ్య, చెడుపాక ప్రభాకర్, కృష్ణమూర్తి, మహేందర్, లేతాకుల రంగారెడ్డి, భిక్షపతి, రవి, శివమణి ఆహ్వానించారు.

లగచెర్ల ఘటనపై ఉద్యోగుల నిరసన

ఖిలావరంగల్: కలెక్టరేట్ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నేతలు

ఖిలావరంగల్/చెన్నారావుపేట/సంగెం/రాయపర్తి, నవంబర్ 12: వికారాబాద్ జిల్లా లగచెర్ల గ్రామంలో కలెక్టర్, రెవెన్యూ ఉద్యోగులపై జరిగిన ఘటనను జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్, జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షుడు గద్దల రాజు, దుర్గారావు, ఇంద్రసేనారెడ్డి, రామకృష్ణ, రాజేశ్వరి, మధుచంద్ర పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేటలో తహసీల్దార్ ఫణికుమార్, డీటీ గూడూరు రజిని, కొండమల్లు రవి, ఆర్ఐ రషీద్, భూక్యా మమత, అంజద్ ఖాన్, డ్యాగల రాజు, కొరె శోభారాణి, శివకోటి, శ్రీనివాస్, మొగిలి, నర్సయ్య, సామ్రాట్, క్రాంతి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాయపర్తిలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ కిరణ్మయి, అదనపు గిర్దావర్ తోట సంధ్యారాణి, జూనియర్ అసిస్టెంట్ మురళీనాయక్, ఉద్యోగులు అంకూస్, ఎల్లయ్య, శిరీష, అరుణ, పద్మ, సోమయ్య నిరసన తెలిపారు. సంగెంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, ఆర్ఐలు శారద, బాలాజీ, శాంత, నరేందర్, కిరణ్, లక్క సుధాకర్, సుధీర్‌రెడ్డి, నిర్మల, రాజేశ్వరి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి: మేయర్

కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షిస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, నవంబర్ 12: ప్రాధాన్యతా క్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను అదేశించారు. మంగళవారం కార్పొరేషన్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి 15వ ఆర్థిక సంఘం, సాధారణ, వరద నష్టం, గ్రీన్ ఫండ్, ఎస్సీ సబ్ ప్లాన్, స్మార్ట్‌సిటీ నిధులతో చేపట్టిన వివిధ నియోజకవర్గాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ, వర్ధన్నపూట, పరకాల నియోజకవర్గాల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు సూచించిన వీలీన గ్రామాల్లో మౌలిక వసతులు, జంక్షన్లు, శ్మశాన వాటికలు, రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతిపాదించిన పనులకు వెంటనే టెండర్ ప్రక్రియను చేపట్టాలని అన్నారు. టెండర్లు పూర్తయినప్పటికి పనులు ప్రారంభించని కాంట్రా క్టర్లను తొలగించి ఇతరులతో పనులు చేయించాలని అన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఈఈలు శ్రీనివాస్, మహేందర్, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

మత్స్యకారులకు చేయూతనిస్తాం

పర్వతగిరి, నవంబర్ 12: మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు ఉచిత చేపపిల్లల పంపిణీ దోహదం చేస్తుందని ఫిషరీస్ ఫీల్డ్ అధికారి హరీశ్ అన్నారు. మండలకేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్‌లో 85 వేల చేప పిల్లలను మంగళవారం ఆయన వదిలారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సదానందం, యశ్వంత్, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్దన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు సునీల్‌రావు, గంగాధర్‌రావు, రాంచందర్, కంటెం సుధాకర్, మత్స్యశాఖ నాయకులు కొండ వెంకటేశ్వర్లు, రావుల రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఫిషరీస్ ఫీల్డ్ అధికారి హరీశ్

ఆటో బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, నవంబర్ 12: ఆటో బోల్తా పడి ఇద్దరికి తీవ్ర గాయలైన ఘటన మండలకేంద్రంలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని నంబర్‌వన్ కాలనీకి చెందిన జంగిలి సదయ్య తన ఆటోలో ఓ మహిళా ప్రయాణికురాలిని ఎక్కించుకొని నర్సంపేట నుంచి వెళ్తున్నాడు. ఈ క్రమంలో చెన్నారావుపేటలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట ఆటో బోల్తా పడడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిని అంబులెన్‌సలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కరీమాబాద్, నవంబర్ 12: చట్టు పక్కల గ్రామాల నుంచి కొనుగోలు చేస్తూ మామునూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని అతడి నుంచి సుమారు రూ. 13 వేల విలువైన ఐదు క్వింటాళ్ల బియ్యంతోపాటు ఆటోను స్వాధీనం చేసుకుని మామునూరు పోలీసులకు అప్పగించారు.

ఇసుక లారీ సీజ్

నల్లబెల్లి, నవంబర్ 12: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీని పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై ప్రశాంత్‌బాబు కథనం ప్రకారం.. అనుమతి లేకుండా లారీలో ఇసుకను తరలిస్తుండగా మంగళవారం పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసులు రుద్రగూడెంలో 365 జాతీయ రహదారిపై పట్టుకున్నారు. అనంతరం డ్రైవర్ దేవరకొండ సందీప్‌ను అదుపులోకి తీసుకుని లారీని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. లారీ ఓనర్ అంకం రాజేందర్‌తోపాటు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

నర్సరీని పరిశీలిస్తున్న డీఎఫ్‌వో అనూజ్ అగర్వాల్

పాకాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

ఖానాపురం, నవంబర్ 12: పాకాలను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తామని డీఎఫ్‌వో అనూజ్ అగర్వాల్ అన్నారు. మంగళవారం ఆయన పాకాలలో జరుగుతున్న అభివృద్ధి పనులతోపాటు అశోక్‌నగర్‌లో నర్సరీని పరిశీలించారు. నర్సరీలో 33 రకాల అటవీ జాతుల మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. వన మహోత్సవంలో పాకాల అడువులతోపాటు రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుతామన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో రవికిరణ్, డీఆర్వో రీనా, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జన్ను నర్సయ్య

'ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి'

వర్ధన్నపేట, నవంబర్ 12: సుప్రీంకోర్టు తీర్పును అనుసరించ